తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 26 -04-2025 | పేజీ :-20

## బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన మాజీ జెడ్పిటిసి

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం సికింద్లపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అకస్మాత్తుగా మరణించడంతో గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా,ఆ గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి 10000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు,అదేవిధంగా నేనున్నానంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.అడిగిన వెంటనే కాదనకుండా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తాకు సీకింద్లపూర్ గ్రామం తరపున మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామారం నర్సింలు,బుల్లెట్ రాజు,ఆంజనేయులు పాల్గొన్నారు .

## ఉగ్రవాదాన్ని రూపుమాపాలి !

- పచ్చని పహల్గాం లోయలో మరణించిన అమరవీరులకు నివాళులు
- కేంద్రం ప్రభుత్వం ఉగ్రవాదుల ఏరివేతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఇండస్ వాటర్ ట్రీటీని నిలుపుదల చేసి ప్రరేపుతులను శిక్షించాలి
- దేశం మొత్తం ముక్తకంఠంతో ఈ దుశ్చర్యను ఖండిస్తోంది
- వనపర్తి పౌర సంబంధాల అధికారి.సీతారాం



2లో

## భూ భారతి చట్టం అవగాహన సదస్సు

**పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు**



**జహీరాబాద్, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి న్యూస్ ):** నియోజకవర్గంలో శుక్రవారం ఝరసంఘం మండల కేంద్రం రైతు వేదికలో జరిగిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులలో పాల్గొన్న శాసన సభ్యులు కోనింటీ మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం గా ఉండేలా అధికారాలు చర్యలు చేపట్టాలని, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని అలాగే భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన రైతులకు కల్పించి, భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, నియోజకవర్గ మండలల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, తట్టు నారాయణ, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచ్ లు బస్వరాజు పటేల్, పరమేష్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు డాక్టర్ నాగన్న ,మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, రైతు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 25**

మండల పరిధిలోని పాంపల్లి గ్రామానికి చెందిన చొక్కారపు మీనాక్షి కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శు క్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి సమక్షంలో చెక్కును మీనాక్షి భర్త చొక్కార ప్రశాంత్ గుప్తకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బరాస నాయకులు సత్తయ్య రాజు మహబూబ్ తదితరులు పాల్గొన్నారు





## ఉగ్ర దాడిని నిరసిస్తూ శివ్వంపేట మండలం నవాబుపేట లో ర్యాలీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:** జమ్మూ కాశ్మీర్లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ మెదక్ జిల్లా శివ్వంపేట మండలం నవబు పేట గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ఘటన ను భారతదేశ ప్రజలందరూ వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నవాబుపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఇంద్రేష్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కార్యక్రమం జరిగింది,గ్రామానికి చెందిన యువత తో పాటు గ్రామ పెద్దలు చిన్నారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సభ్య సమాజంలో ఇటువంటి ఘటన జరగడం చాలా బాధాకరమని నవబుపేట గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## పెండింగ్ వేతనాలు, 3నెలల పీఎఫ్ డబ్బులు చెల్లించాలి

జహీరాబాద్, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలో గల మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల అధికారుల నిర్లక్ష్యం తగదని తక్షణమే పెండింగ్లో ఉన్న జీతం ఇవ్వాలని, మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ డబ్బులు చెల్లించాలని పనిలో గాయపడ్డ సామెల్ కుటుంబాన్ని ఆదుకోవాలని, వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ రెక్కాడితేగానే డొక్కడిని పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు నిత్యం ఉదయం 5 గంటలకు డ్యూటీలకు చేరుకొని విధులు నిర్వహిస్తున్న జీతాలు చెల్లించడంలో మాత్రం తాత్సారం చేయడం సరైన పద్ధతి కాదాని మూడు నెలలుగా పిఎఫ్ కూడా చెల్లించకపోవడం దారుణమని అన్నారు.

## జుమ్మా నమాజులో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:** పహాల్గం లో మొన్న జరిగిన హింస కాండ ను నిరసిస్తూ శివ్వంపేట మండల కేంద్రంలో ని మొహమ్మదియా మస్జిద్ లో శివ్వంపేట ముస్లిం మైనారిటీ యువకులు,పిల్లలు,పెద్దలు,అందరూ నల్ల బ్యాడ్జ్ లు ధరించి జూమా నమాజ్ తరువాత నిరసనలు తెలుపడం జరిగింది.ముస్లిం యువకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి బాధాకరమని,సందర్శనకు వచ్చిన అమాయక ప్రజల పై ఉగ్రదాడి మమ్మల్ని బాధించింది అని అన్నారు, ప్రభుత్వం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు,

# ఉగ్రవాదాన్ని రూపుమాపాలి....!

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** పచ్చని ప్రకృతి రమనీయతతో పర్యాటకులను ఆకర్షిస్తున్న పహల్గాంలో జరిగిన దాడితో భయానక పరిస్థితులు నెలకొనే లా చేసిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని వనపర్తి ప్రజా సంబంధాల అధికారి సీతారాం తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఉగ్రదాడి కి నిరసనగా, అందులో మరణించిన అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో వనపర్తి వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ సీతారాం మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాలు, కులాల ప్రజలు ఐక్యమత్యంతో జీవిస్తున్నారని, ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలుపంచుకుంటున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్ ను అభివృద్ధి చేస్తోందని, కొన్నేళ్లుగా పర్యాటకరంగం ఊపందుకుందని అన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన పర్యాటకులు పహల్గాం కు వెళ్తూ స్వేచ్ఛగా ప్రకృతిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. కానీ ఇది ఓర్వలేని వారు ఉగ్రవాదులను ప్రేరేపించి.. పచ్చని కాశ్మీర్ లో అలజడి సృష్టించేందుకు దాడి చేయించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకొని.. ఎలా కట్టడి చేయాలో ప్రత్యేక ప్రణాళిక రచించాలని కోరారు. ఇండస్ వాటర్ ట్రీటీని వెనువెంటనే నిలుపుదల చేయడంతోపాటు క్రాస్ బార్డర్ టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని అన్నారు. భారతదేశం శాంతిని కోరుకుంటుందని అలా అని మన పౌరులపై దాడి చేసి చంపేస్తే ప్రతిఘటన కూడా తీవ్రంగా ఉండాలన్నారు. సీనియర్ జర్నలిస్టు కొండన్న మాట్లాడుతూ భారతదేశంలో ఎప్పుడు ఉగ్రదాడి జరిగినా దాయది పాకిస్థాన్ హస్తం ఉందని తేటతెల్లమైందని అన్నారు. ఉగ్రవాదాన్ని తరాలుగా పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఇప్పటికే ఆ దేశం ఆర్థికంగా చితికిపోయినా.. దేశాభివృద్ధిని వదిలేసి.. కేవలం ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సంబంధాల శాఖ అధికారి.(డిపీఆర్ఓ)సీతా రాం నాయక్, వర్కింగ్ సీనియర్ జర్నలిస్టులు. నోముల రవీందర్ రెడ్డి, బోలెమోని రమేష్, కొండన్న యాదవ్, జానీ,బొడ్డుపల్లి లక్ష్మణ్,పికిలి రాము,ఖలీల్, జర్నలిస్టులు.గోపాల్,దినేష్, కుమార్,శ్యామ్, శ్రీనాథ్,మల్లి ఖార్జున్, తిరుపతి, బంకల రవి, పురుషోత్తం, గోపాల్, అనిల్, గట్టు శేఖర్,బొడ్డుపల్లి రాజు, అరుణ్ రాజ్, మదనాపురం రవి, గోపాల కృష్ణ,రాములు,గంధం రవి,ఫోటో గ్రాఫర్స్. యూసఫ్, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజు భక్తి అమోఘం అని సన్మానించి



**రాయపోల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** భద్రాచల రామయ్య కల్యానానికి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు 250కిలోల గోటి తలంబ్రాలు అందించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజుకు తిరిగి 100కిలోల ముత్యాల తలంబ్రాలు బహుకరించగా శుక్రవారం నాడు స్థానిక సరస్వతీ శిశు మందిర్ లో అడిషనల్ సివిల్ జడ్జి ప్రియాంక గారు ముఖ్య అతిథిగా హాజరై స్వాగతం పలికారు. అనంతరం జడ్జి ప్రియాంక గారు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం వారు రామకోటి రామరాజు భక్తికి మెచ్చి 100కిలోల ముత్యాల తలంబ్రాలు అందించడం దాని వెనక నిరంతర కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. సీతారాముల కల్యానానికి లక్షల మంది 250కిలోల గోటి తలంబ్రాలు అందించడం. వారందరికీ తిరిగి 100కిలోల తలంబ్రాలు తీసుకొచ్చి గ్రామ, గ్రామన పంపిణికి రామకోటి రామరాజు శ్రీకారం చుట్టడం అయన రామభక్తి అమోఘం అని శాలువాకప్పి భగవతద్గీత పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. మమ్మల్ని కూడా భాగస్వాములను చేయడం సంతోషంగా ఉందన్నారు. సామజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రాముని కోసమే తన జీవితం అంకితం చేసిన రామకోటి రామరాజు ధన్యుడన్నారు. 100కిలోల భద్రాచల తలంబ్రాలు మన గ్రామానికి తీసుకురావడం అనంతరం తెలంగాణ అంతట పంపిణి చేయడం అభినందనీయం అన్నారు. సరస్వతీ శిశు మందిర్ ప్రిన్సిపల్ కొరిడే హరినాపవన్ మాట్లాడుతూ గోటి తలంబ్రాల్లో మళ్ళీ మాకు ముత్యాల తలంబ్రాలు అందించడం అపర రామ భక్తునిగా పేరు పొందిన రామకోటి రామరాజుకే సాధ్యం అన్నారు.

# రజతోత్సవ సభ ను విజయవంతం చేయండి



**కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 25:** బి ఆర్ ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవ సభకు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు గిరిజన నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్ పిలుపునిచ్చారు శుక్రవారం ఆయన మండల కేంద్రమైన కౌడిపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీ యావత్తు తెలంగాణ ప్రజల ఏండ్ల నాటి కలలు సాకారం చేసిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అన్నారు అధినేత తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈనెల 27 ఆదివారం నాడు ఎల్కతుర్తి హనుమకొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు గులాబీ సైన్యం తరలివెళ్లి 25 వసంతాల భారీ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకే - పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఏప్రిల్ 25: "ఇళ్లు లేని నిరుపేదల కండ్లలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం" అని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. జమనూర్ మండలంలోని దుధగోండ గ్రామపంచాయతీ పరిధిలోని గట్ లిగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయల విలువైన ఇళ్లు మంజూరు చేస్తూ, వారి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది," అన్నారు. ఇటీవల టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించిన ఆయన, "ఒకే ఒక్క నిరుపేద కుటుంబానికైనా ఇల్లు కట్టించిన పాపాన పోలేదు" అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే వేలాది మంది పేదలకు ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, ధనరాజ్ పాటిల్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి అమానవీయం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ ఇస్లాం మత చాందాసవాద ఉగ్రవాదులు మారన హెూమం సృష్టించారని నేషనల్ హ్యూమన్ రైట్స్ టేక్మాల్ మండల అధ్యక్షులు పవన్ అన్నారు. జమ్ముకాశ్మీర్ లోని అనంతనాగు జిల్లాలో పహల్గం ప్రాంతంలోని బైసరీస్ వ్యాలీలో పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లాం మత చాందస ఉగ్రవాదులు భారత యాత్రికుల పైన జరిపిన మారణ హెూమాన్ని ఖండించారు. మతం పేరుతో మారణహెూమం సృష్టించాలనుకోవడం మూర?త్వమని ఉగ్రవాద అరాచకాలకు మతం ప్రామాణికమైందని అన్నారు. ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకోవడానికి కాశ్మీరులో రక్తపాతం సృష్టించి భారతదేశమును అస్థిరపరచెందుకు చేసిన ప్రయత్నం సఫలం కాదన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున ఖండిస్తున్నాని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని గాయపడిన వారికి సానుభూతిని తెలియజేస్తున్నాని తెలిపారు.

# శనివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన:

**ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ.2 కోట్ల 31 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డివిజన్ అభివృద్ధిలో భాగంగా శనివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శంకుస్థాపన కార్యక్రమం వివరాలు:ఉదయం 09:30 గంటలకు పాపిరెడ్డి నగర్ లోని గాంధీ విగ్రహం వీధిలో రూ.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టేబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన.ఉదయం 09:45 గంటలకు పాపిరెడ్డి నగర్ లోని సబ్ స్టేషన్ రోడ్డు వద్ద రూ.1 కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.ఉదయం 10:00 గంటలకు రాజీవ్ గృహకల్పలో రూ. 51 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన.ఉదయం 10:15 గంటలకు మస్జీద్ బండలో రూ.30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.కావున శేరిలింగంపల్లి డివిజన్ లోని సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు,బస్తీ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబర్స్, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు సకాలంలో విచ్చేసి సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమములను విజయవంతం చేయగలరని మనవి.

## ప్రణాళికాబద్దంగా పటాన్ చెరు డివిజన్ అభివృద్ధి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(ఏప్రిల్25) :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు డివిజన్ ను అభివృద్ధికి పరుస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ నేతాజీ నగర్, సీతారామయ్య కాలనీ, గోకుల్ నగర్, తదితర కాలనీలలో ఐదు కోట్ల 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, పార్కులు, అంతర్గత మురుగు నీటి కాలువలు, విధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వీటితోపాటు మరో రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# నానక్ రామ్ గూడలో స్మైలైన్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** దంత వైద్య రంగంలో ఎంతో ప్రసిద్ధి చెందిన స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ తన మూడో బ్రాంచ్ ను నానక్ రామ్ గూడలో ప్రారంభించింది. ఈ సందర్భంగా స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా దంత వైద్య రంగంలో సరికొత్త ప్రమాణాలు పాటిస్తూ ఉన్నామన్నారు. నానక్ రామ్ గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మూడో బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అత్యాధునిక సదుపాయాలతో పంజాగుట్ట, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ఇప్పటికే సేవలందిస్తున్నామని చెప్పారు. ఆధునిక వైద్య పద్ధతులపై ఎంతో నిబద్ధతతో ఉన్నామన్నారు. ఇదే స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ ను అగ్రపథంలో నిలిపిందన్నారు. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ సాంకేతికతను కలిగి ఉన్నామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్ధారణ పద్ధతులు అత్యంత కచ్చితత్వాన్ని అందిస్తాయని తెలిపారు. సీఈఆర్ఈసీ సిస్టమ్ ద్వారా అదే రోజు క్రౌన్‌లను ఏర్పాటు చేయవచ్చన్నారు. లేజర్ డెంటిస్ట్రీ తక్కువ నొప్పితో, స్వల్ప శస్త్రచికిత్సకు మార్గం సుగమం చేస్తుందన్నారు. మా గ్రూప్‌లోని మూడు హాస్పిటల్స్ లో 50 పైగా ఆధునిక దంత చెయిర్స్ ఉన్నాయన్నారు. అత్యంత అనుభవం గల 40 మంది నిపుణులు ప్రతి రోజూ 200 పైగా రోగులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. మా ప్రత్యేకత ఏమిటంటే.. ప్రతి రోగికి అత్యుత్తమ చికిత్స అందించేందుకు నిపుణుల బృందం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇది అత్యుత్తమ చికిత్స విధానం అన్నారు. ఇది అంతర్జాతీయంగా ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. అమెరికాలోని అనేక డెంటల్ క్లినిక్‌లు నిత్యం స్మైలైన్ నిపుణులతో టెలీ కన్సల్టేషన్ ద్వారా సలహాలు తీసుకోవడం.. మేము పాటిస్తున్న ప్రపంచస్థాయి ప్రమాణాలకు, విశ్వాసానికి నిదర్శనమన్నారు.ఈ ప్రమాణాలతో చికిత్సలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ స్మైలైన్‌లో దంత వ్యాధులకు చికిత్స మాత్రమే చేయడం లేదని, మనుషులకు సేవ చేస్తున్నామని తెలిపారు. ప్రతి చిరునవ్వు వెనుక ప్రపంచ స్థాయి వైద్యం అందుబాటులో ఉంచడమే లక్ష్యమన్నారు. రోగుల సౌకర్యం, భద్రతకు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు.ఈ హాస్పిటల్‌లో అనేక ఆధునిక డెంటల్ చెయిర్లు కలవన్నారు.ఈ చెయిర్ల ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించనున్నామని చెప్పారు. అత్యున్నత ప్రమాణాలతో స్టెరిలైజేషన్ యూనిట్లు కలవన్నారు. స్మైలైన్‌లో చికిత్స ఎంతో నైపుణ్యం కలిగిన వైద్యుల పర్యవేక్షణలో కలదన్నారు. అందులో డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సునీత, డాక్టర్ కీర్తి, డాక్టర్ ప్రీతి, డాక్టర్ అమూల్య ఉన్నారన్నారు. వీరు మానవీయతతో కూడిన వైద్య సేవలు అందించడంలో ఎంతో నిబద్ధత కలవారన్నారు. ఇది అధునాతన రోగి కేంద్రీకృత సాంకేతికతలతో దంత సంరక్షణ భవిష్యత్తునుపునర్నిర్వచిస్తుందని పేర్కొన్నారు.కచ్చితత్వం, సౌలభ్యంతో వేగంగా చికిత్స అందించడానికి రూపొందించామని తెలిపారు.

# క్యాన్సర్ నివారణలో వాక్సిన్ల పాత్ర కీలకం కేర్ హాస్పిటల్

**తల్లిదండ్రులను హెచ్పీవి హెపటైటిస్ బి వ్యాక్సిన్లతో యువతీ, యువకులను రక్షించాలని కోరుతున్న కేర్ హాస్పిటల్స్**

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): క్యాన్సర్ అనే పదం అనగానే మనసులో భయం కలిగిస్తుంది. ఇది ఈ రోజుల్లో భారత్‌లో మరింత మందిని ప్రభావితం చేస్తోంది, కేవలం అనారోగ్యకరమైన అలవాట్ల వల్ల కాకుండా అవగాహన లేకపోవడం,ఆలస్యం అయ్యే నిర్ధారణ కారణంగా కూడా. 2022లో భారత్‌లో 14.6 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి.2025 నాటికి ఈ సంఖ్య 15.7 లక్షలకు చేరుకుంటుందని అంచనా. మహిళలలో, సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తాయి.దురదృష్టవశాత్తు, చాలా మంది ఈ రోగం చివరి దశలో ఉన్నప్పుడు మాత్రమే డాక్టర్లను కలుస్తారు, ఇది చికిత్సను కష్టతరం చేస్తుంది.కానీ మంచి విషయం ఏమిటంటే, కొన్ని రకాల క్యాన్సర్లను వ్యాక్సిన్ల ద్వారా నివారించవచ్చు.ఈ ఏడాది ప్రపంచ వ్యాక్సినేషన్ వారం (ఏప్రిల్ 24%-%30) హ్యూమన్‌లీ పాసిబుల్ ప్రొటెక్టింగ్ ఫ్యూచర్ జనరేషన్స్ అనే థీమ్‌తో జరుపుకుంటున్నది.ఇది వ్యాక్సిన్లు ఎలా ప్రజలను తీవ్రమైన వ్యాధుల నుండి, వాటిలో కొన్ని క్యాన్సర్ల నుండి రక్షించగలవో తెలియజేస్తోంది.కేర్ హాస్పిటల్స్, సర్వికల్,కాలేయ క్యాన్సర్లను నివారించడానికి వ్యాక్సిన్ల ప్రాముఖ్యతను గుర్తు చేస్తోంది.హై-టెక్ సిటీ లోని కేర్ హాస్పిటల్స్, సీనియర్ కన్సల్టెంట్



సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సతీష్ పవార్ మాట్లాడుతూ...వ్యాక్సిన్లు క్యాన్సర్‌ను దాదాపుగా నివారించగలవు.హెచ్పీవి మరియు హెపటైటిస్ బి వ్యాక్సిన్లు మనకు రాబోయే సంవత్సరాల్లో క్యాన్సర్‌ను తగ్గించేందుకు ఒక నిజమైన అవకాశం ఇస్తాయి.ఈ వ్యాక్సిన్లు తగిన సమయానికి పిల్లలకు,యువతులకు ఇవ్వడం ఎంతో కీలకమైనది అని అన్నారు.హై-టెక్ సిటీ లోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రభా అగర్వాల్ మాట్లాడుతూ...హెచ్పీవి వ్యాక్సిన్ సర్వికల్ క్యాన్సర్ ను సమర్థవంతంగా నివారించవచ్చు.తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించి, తమ కుమార్తెలను సిఫారసు చేసిన వయస్సులో వ్యాక్సిన్ ఇప్పించుకోవడంపై దృష్టి పెట్టాలి. 26 సంవత్సరాల వయస్సు దాటిన యువతీ యువకులు కూడా ఈ వ్యాక్సిన్ ద్వారా లాభపడవచ్చు.ఇది వారి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడడానికి ఒక అత్యంత సమర్థవంతమైన మార్గం.అని తెలిపారు.భారతదేశం క్యాన్సర్ రహిత భవిష్యత్తు వైపు అడుగులు వేయడంలో, ప్రజల పాత్ర చాలా ముఖ్యమైనది. ప్రపంచ వ్యాక్సినేషన్ వారోత్సవం 2025 మనకు ఇదే స్ఫూర్తిని కలిగిస్తుంది. క్యాన్సర్ నివారణ సాధ్య అది ఒక సులభమైన వ్యాక్సిన్‌తో మొదలవుతుంది.

కొద్దిపాటివర్ష మొస్తే చాలు,రోడ్లన్నీ జలమయంబిఇళ్లల్లోకి వర్షము నీరు. ముని పల్లి ఏప్రిల్ 25 (ప్రజా జ్యో తి )కొద్దిపాటి వర్షము కురుస్తే చాలు రోడ్లన్నీ పూర్తిగా జలమయమవుతున్నాయని మండల పరిధిలోని బో డపల్లి గ్రామము లోని ప్రజలు తెలిపారు.దీంతో వర్షపు నీరు రోడ్ల , కూడలి ల నుండి నివాస గృహాల్లోకి వస్తున్నాయని చెప్పారు .గ్రామములో నీ కాలనీల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని అంటున్నారు .గ్రామములో లోతట్టు ప్రాంతాల ను గుర్తించి వర్షపు నీరు రోడ్ల కూడలి వద్ద ఆగకుండా,ఇళ్లల్లోకి రాకుండా చూడాలని అధికారులకు,ప్రజాప్రతినిధులకు కోరుతున్నారు.ప్రజాజ్యో తీ ద్వారానైనా సమాచారము తెలుసుకొని మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు స్పందించి దీర్ఘ కాలం నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న వర్షము నీరు సమాస్యనుండి ప్రజలకు న్యాయము చేయాలని కోరుతున్నారు





## రై తులను వెంటాడుతున్న అకాల వర్షాలు.బిఆందోళనలో రైతన్నలు.

**మునిపల్లి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** గత వారము రోజుల నుంచి అకాల వర్షాలు రైతులను వెంటాడుతున్నాయి.ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పత్తి పంట కందులు,పెసర,మినుము,జొన్న,తదితర పంటలను రైతులు సాగుచేశారు.దీపావళి నుండి సంక్రాంతి పండుగ జనవరి నెల వరకుపంటలు రైతులచేతికి వచ్చాయి.అంతరము జనవరి నెల మొదలుకొని ఫిబ్రవరి నెల వరకు నీటి వసతి గల బోరు బావులు,కలిగిన రైతులు ఆరుతడి పంటలుగా నీళ్ళ జొన్న,శనగ,తెల్ల కుసుమ ,కూరగాయలు, తదితర పంటలను రెండవపంటగా,రబీ పంటగా రైతులు సాగుచేశారు.మండలములో సుమారు రెండువందలకు పైగా శనగ,మరో రెండు వందలకు పైగా నీళ్ళ జొన్న, వరి ఇతర పంటలు వంద ఎకరాల వరకు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారుల లెక్కలూచెప్పుతున్నాయి.రబీ సీజన్ కు సంబంధించిన పంటలు కొన్ని రైతుల చేతికి రాగా మరికొన్ని పంటలు చేతికి రావటానికి మరో పదిహేను రోజులు పట్టే అవకాశం ఉందని రైతులు చెపుతున్నారు.ఈ తరుణంలో గత వారము రోజుల నుంచి ఉరుములు మెరుపులతో,గాలి వాన లు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆరుకాలము శ్రమించి ఇంటిల్లి పాధి కుటుంబసభ్యులుకష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయములో రోజు వారీగా కురుస్తున్న అకాల వర్షాలకు తమ పంటలు ఏమవు తాయోనని రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు ప్రస్తుతము కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పంటలను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పంట ధాన్యాన్ని కి కొర్రీలు పెట్టకుండా రైతుల పంట చేలల్లో,లేదా ఇంటి దగ్గర కోనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.పండించిన ధాన్యాన్ని నిల్వ చేయటానికి గ్రామాల్లో గోదాములు లేవని నూర్పిడి మార్పిడీఆరపెట్టే సమయములో అకాలవర్షాల కారణంగా రైతులు మరిన్ని ఇబ్బందులు నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వము సకాలములో కొనుగోలు చేసి న్యాయం చేయాలని రైతులు దిమాండుచేస్తున్నారు.ఫోటో.



# రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

లిఅబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)లిసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాది రెడ్డి,రంగారెడ్డి జిల్లా రైతు సేవ సంఘం అధ్యక్షులు కొంతం మాధవ రెడ్డి నాయకత్వంలో రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ప్రతినిధి బృందం తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డిసిసిబి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార కేంద్ర అపెక్స్ బ్యాంక్ (టెస్ట్ క్యాబ్) వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ను కలుసుకొని జిల్లాలోని వివిధ రైతు సమస్యలపై ఆయనకు మెమరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా రైతులకు ఇప్పటివరకు 1,2, ఎకరాల వరకు కూడా రైతు భరోసా ఇవ్వలేదని,2 లక్షల రూపాయల సంపూర్ణ రుణమాఫీ రైతులకు అమలు కాలేదని, విషయంలో తమరు చర్యలు తీసుకొని రంగారెడ్డి జిల్లా రైతులకు రెండు పంటల రైతు భరోసా ఇవ్వడంతో పాటు, 2 లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, బ్యాంకుల్లో రైతు లోనుకు సంబంధించి లావాదేవీలు నడిచేటప్పుడు సర్వర్ సమస్య ఏర్పడుతున్నందున అందుకు ప్రత్యామ్నాయంగా ఇతర ఏర్పాటు చేసి రైతులకు త్వరితగతిన లోన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఒక ఎకరమునకు క్రాప్ లోను లక్ష రూపాయలు,ఎల్టి లోనూ10 లక్షల రూపాయలు ఒక ఎకరానికి



ఇవ్వాలన్నారు.55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయల పింఛను అందించడంతోపాటు రెండు లక్షల వరకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలన్నారు. రైతులు లోను తీసుకునే సమయంలో పాన్ కార్డు నిబంధన తొలగించాలని,రైతులకు కల్తి లేని నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీపై ఇవ్వాలని, వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని,సహకార బ్యాంకు సభ్యులు అకారణంగా చనిపోయినప్పుడు దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి 50వేల రూపాయలు సహాయం అందించాలన్నారు.సన్న బియ్యం లేదా దొడ్డు బియ్యం పంట పండించిన రైతులకు బోనస్ ఇవ్వాలని మెమోరాండంలో వారు పేర్కొన్నారు.

## అంభీర్ చెరువు ఆక్రమణలను పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించిన ఎమ్మార్వో ఫూల్ సింగ్.

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) :** ప్రగతినగర్ అంభీర్ చెరువును బాచుపల్లి ఎమ్మార్వో ఫూల్ సింగ్ ఇతర రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. చెరువును పూడ్చివేస్తూ చెరువును ఆనుకొని అక్రమంగా నడుస్తున్న షాపులను వెంటనే తొలగించాలని ఆర్ఐ ని ఆదేశించారు, చెరువుదగ్గర రోడ్ కు ఇరువైపులా ఉన్న చికెన్ షాపులను వెంటనే అక్కడి నుంచి తీసివేయాలని షాపు వాళ్లను హెచ్చరించారు. ఆదివారం మాంసాహారం విక్రయించే షాపుల వాళ్లు వ్యర్థాలను చెరువులో పారవేస్తున్నారన్న స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు ఆయా షాపులపై చర్యల కోసం న్ ఎం సి టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు , ఉప్పు జస్వంత్ , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నర్సింహా స్వామి సప్తదశ 17వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కిసరా మండలం ఈశ్వరాపురం గ్రామంలో శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నర్సింహా స్వామి సప్తదశ 17వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నవకలశ అభిషేకము,అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణలో లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మి నారాయణ గౌడ్, కిసరా ఎంపిపి ఇందిరా, మల్లవరపు హరి గౌడ్, శివ సాయి గౌడ్, రంగా వెంకటేష్, ఓరగంటి శ్రావణ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## జగద్గిరిగుట్ట నుంచి ఉప్పెనై కదలాలి... రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)** 126 - జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించిన "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకల సమీక్షా సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఛలో వరంగల్ కార్యక్రమ ఏర్పాట్లపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీ ఇచ్చే ప్రతీ పిలుపుకు స్పందిస్తూ ఐకమత్యంగా నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటిపై ఉంటూ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరోమారు ఛలో వరంగల్ సభకు భారీ సంఖ్యలో బయల్దేరి వెళ్లి రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, పాపిరెడ్డి, దాసు, బ్రహ్మానంద చారి, శశిధర్, జైహింద్, అజం, యాదగిరి, మహేందర్, విఠల్ ముదిరాజ్, శంకర్, రాజేష్, తిరుపతి, ప్రభాకర్, ఆంజనేయులు, పరశురాం, ముంతాజ్ అలీ, సాజిద్, దినేష్, గోపాల్, హనుమంత్, కురుమారెడ్డి, పాపిరెడ్డి, సంపత్ రెడ్డి, విగ్నేష్, రామరాజు, మహేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరాగౌడ్, ప్రధాన కార్యదర్శి శాంతి, మహిళా నాయకురాలు మంజుల, జ్యోతి, లక్ష్మి, వరలక్ష్మి, కార్యకర్తలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారాస అధినేత కేసీఆర్ సైకత శిల్పంను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

**ఛలో వరంగల్ సభ విజయవంతం కోసం పూరీ తీరాన సైకత శిల్పం**

**25 ఏళ్ల సంబరంకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని రవీందర్ యాదవ్ ఏర్పాటు**

**రవీందర్ యాదవ్ కృషిని కొనియాడిన ఎమ్మెల్సీ కవిత**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో సభకు తరలి వస్తామని రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కవితకు తెలిపారు. ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా ఆయన స్పష్టం చేశారు.



# చేవెళ్లలో ఏడిఎస్ డాన్స్ స్టూడియో ప్రారంభం

**- డాన్స్ స్టూడియో ను ప్రారంభించిన మోయిన్ మాస్టర్**

**చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కేసారం గ్రామానికి చెందిన కాసుల రామ్ లక్ష్మీ గౌడ్ ఏర్పాటుచేసిన ఏడిఎస్ డాన్స్ స్టూడియో ను శుక్రవారం మొయిన్ మాస్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల పరిసర ప్రాంతాల యువతి యువకులు డాన్స్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని వృధా చేసుకోకుండా డాన్స్ శిక్షణ పట్ల దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గెస్ట్ క్రాంతి కుమార్, నరేష్ న్యూరో,సాయి చైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఏడియస్ డాన్స్ స్టూడియో నిర్వాహకుడు కాసుల రామ్ లక్కీ గౌడ్, కేసారం గ్రామస్తులు కాసుల రాము గౌడ్, సుధాకర్, విఠల్ ప్రసాద్ గౌడ్, రాఘువేందర్ రెడ్డి, శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, మహేందర్ రెడ్డి, పృథ్వీరాజ్, ఖలీల్ , కుటుంబ సభ్యులు లహరి, అంజయ్య, కిష్టయ్య,రిథమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో క్రాంతి కిరణ్ శిష్య బృందం తో కూచిపూడి నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పద్మావతి ఆర్ట్స్ అకాడమీ,సూత్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ గురువర్యులు క్రాంతి కిరణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి, హిమగిరితనయే, జతిస్వరం,మూషిక వాహన, రామాయణ శబ్దం,బృందావన నిలయే, నమశ్శివాయతే, చక్కని తల్లికి, దశావతరాలు మొదలైన అంశాలకి సహస్ర, లక్ష్మి, అమూల్య, అదితి, దేవంశీ, చర్విత, పర్ణిక, ప్రద్యుతి, వణ్మయి, వీక్షిత్ , వినమ్ర, విశాఖ, క్షిరాజా, ఆరాధ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# తుర్కయంజాల్ లో ఘనంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్




అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) ఏఐసీసీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లె నరసింహారెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునందుకొని శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, మాజీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ లతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని గుర్తించి ఇక్కడ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మాడుగుల ఇన్చార్జి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ మాట్లాడుతూ భారతదేశ పౌరులకు తమ హక్కులను విధులను ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలిసేలా భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. హిందువులు ముస్లింలు క్రైస్తవులు ఈ గ్రంథాల కన్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అనే గ్రంథం చాలా గొప్పది అన్నారు. పేద ప్రజలకు ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు న్యాయం జరిగింది భారత రాజ్యాంగం ద్వారా అన్నారు. రాచరిక వ్యవస్థను రూపుమాపి రాజ్యాంగం ద్వారా ఓటు హక్కును కల్పించి మనల్ని పాలించే వ్యక్తిని మనమే ఎన్నుకునే కొత్త విధానానికి భారత రాజ్యాంగం స్ఫూర్తి ఇచ్చిందన్నారు. ఆ రాజ్యాంగాన్ని తీసుకువచ్చి ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాబట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తే భారతజాతిని అవమానించినట్లుగని ఆయన అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని పహల్ గాంలో తీవ్రవాదుల దాడిలో మృతి చెందిన టూరిస్టులకు సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి బయలుదేరి పలు కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, రాష్ట్ర సేవాదళ్ నాయకులు మంకాల దాస్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, తెలంగాణ స్టేట్ సెక్రటరీ కొత్త కురుమ యశ్వంత్, మాజీ కౌన్సిలర్లు కుంట గోపాల్ రెడ్డి, మరి మహేందర్ రెడ్డి, సామ భీమ్ రెడ్డి, కాకుమాను సునీల్, లిక్కి వెంకట్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి శ్యామల, గుండా శ్రీశైలం, భాస్కర్ రావు, గుండ్ల అర్జున్, ఎరుకలి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మహనీయుల బాటలో నడుద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**25. ఏప్రిల్ ట ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం. బాపు జ్యోతి పూలే. రాష్ట్ర దేశ రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క జన జాతర సభను ఏప్రిల్ 29న సంగారెడ్డి పట్టణంలో జరిగే పూలే,అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరుతూ మనూరు మండలం హుక్రాన గ్రామంలో సమావేశం నిర్వహించారు. కల్వా ర్. సిర్గాపూర్. నాగలిగిద్ద. నిజాంపేట్. నారాయణఖేడ్ తదితర మండల కు చెందిన అభిమానులు కార్యకర్తలు పాల్గొని జన జాతర ఉండడం పిలుపునిచ్చారు . కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు మహాత్మ జ్యోతిబాపూలే తన జీవితాంతం కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడినారని విద్య కోసం ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్ష,అంటరాని వ్యతిరేకంగా పోరాడినారని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని అన్నారు ఈ నెల 29న సంగారెడ్డి పట్టణంలో పూలే, అంబేద్కర్ జన జాతర సందర్భంగా ఆట,పాట, సాంస్కృతిక కార్యక్రమాలు,నాయకుల ఉపన్యాసాలు ఉంటాయని ముఖ్య అతిథులుగా అంబేద్కర్ వాది జేబీ రాజు, బహుజన వాగ్గేయకారులు ఏపూరి సోమన్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు లు హాజరవుతున్నారని జిల్లాలో సామాజిక ఉద్యమ నాయకులు ప్రసంగిస్తారని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సింలు నాయకులు బాలరాజు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం రాజు సంతోష్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు మహేష్ సామాజిక ఉద్యమ నాయకులు కాన్సిరాం చందు అనిల్ పవన్ రఘు ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



చెట్టుకు ఉరివేసుకొని ఒక వ్యక్తి చనిపోయిన సంఘటన బుదెర గ్రామ శివారులో చోటు చేసుకుంది సంఘటన జరిగి చాలా రోజులు కావడంతో శవం పూర్తిగా కుళ్ళిన స్థితిలో స్థానికులు చూసి పోలీస్ అధికారులకు సంచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి ఎస్ఐ రాజేష్ నాయక్ చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు కొల్కుంద శ్రీనుగా అనుమానిస్తున్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి వుంది

## మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**- బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**- మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**



**చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** దేశ ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భాజపా మండలాధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు శుక్రవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి హత మార్చడంలో మోదీ ప్రమేయం ఉందని అనుమానం కలుగుతుందంటూ పూడూరు మండలం మేడిపల్లి కలాన్ కు చెందిన పత్తి మల్లేష్ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్ట్ చేశాడు. వాట్సాప్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఆ వీడియో వైరల్ గా మారడంతో అతనిపై చర్యలు తీసుకోవాలంటూ చేవెళ్ల ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ ను కోరారు. ప్రధానిపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఆడ్జెట్ల శ్రీనివాస్, కృష్ణ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జయసింహా రెడ్డి, ప్రకాష్, జైపాల్ పాల్గొన్నారు.

## "ఏఏఏ అబాకస్ 2.0" ఉచిత శిక్షణ యాప్ పోస్టర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి, ఏప్రిల్ 25:** విద్యార్థుల గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన "ఏఏఏ అబాకస్ 2.0" యాప్ ఉచిత శిక్షణ కార్యక్రమ పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు నేడు అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వ్యవస్థాపకులు శ్రీ అడ్లగట్ట గంగాధర్ గారు మాట్లాడుతూ, న్యూరో టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేసిన ఈ అబాకస్ యాప్ ద్వారా విద్యార్థులు తమ చేతివేళ్లపై వేగవంతంగా జమ, తీసివేత, గుణాకార, భాగాహార లెక్కలను శిక్షణ పొందగలుగుతారన్నారు. 10,000 వరకు సంఖ్యలను వేగంగా లెక్కించే సామర్థ్యం ఈ విధానంలో ఉందని వివరించారు. ఈ శిక్షణ శిబిరం పూర్తిగా ఆన్లైన్ ద్వారా నిర్వహించబడుతుంది. 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఈ యాప్ ద్వారా లెవెల్-1 శిక్షణను ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. యాప్ యాక్సెస్ కోసం కేవలం రూ.99 చెల్లించాల్సి ఉంటుంది. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గణితం పట్ల భయం పోయి, ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ శ్రీ వెంకటేశం గారు, ఏఎంఓ (అకడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్) శ్రీ బాలయ్య గారు, జిసిడిఓ శ్రీమతి సుప్రియా గారు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీ తాజుద్దీన్ గారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విదేశీ ప్రతినిధుల పర్యటనలి -ఉపాధి హామీ పథకం అమలు తీరును సమీక్షంచేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం





**సంగారెడ్డి , ఏప్రిల్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సదాశివపేట మండలం, సూరారం గ్రామంలో 25 మంది విదేశీ ప్రతినిధుల పర్యటించారు. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+టా%) అమలు తీరును సమీక్షంచేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులు వున్నారు. విదేశీ ప్రతినిధుల బృందానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలికారు. పథకానికి అనుసంధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించరూ బృందం సభ్యులు పథకానికి లబ్ధి పొందుతున్న గ్రామీణ కార్మికులతో మాట్లాడారు. ఉపాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. వారు పథకం ద్వారా గ్రామీణ జీవన విధానంలో జరిగిన మార్పులను దగ్గరగా గమనించారు. పర్యటన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విదేశీ బృందానికి నీటి సంరక్షణ, పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై, సామాజిక తనిఖీ పై వివరించారు. విదేశీ ప్రతినిధులు తెలంగాణలో పథకం అమలు పద్ధతులను మెచ్చుకున్నారు. ప్రత్యేకించి, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను వారు ప్రశంసించారు. తెలంగాణలో %వీ+చీ=జు+టా% పథకం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాల్లో లేని ఈ ఉపాధి హామీ పథకం భారతదేశంలో మాత్రమే ఉన్నదని వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పని కల్పించడ%శీ% గొప్ప విషయం అన్నారు. అంతకుముందు ఉపాధి హామీ పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,అడిషనల్ కమిషనర్ శేషకుమార్,%ంజూఎ% మురళి , పిడి డిఆర్డిఏ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ లు బాలరాజు, జంగారెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు వర్షిని, పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హామీల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి**

**చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి జయమ్మ అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగాయని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ 11 సంవత్సరాలు గడుస్తున్న కోటి ఉద్యోగాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగం నాలుగు శాతం పెరిగిందని ఉద్యోగాలు లేక యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే నెరవేర్చాలని గ్రామాలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఒక ప్రకటనల తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల పాల్గొన్నారు.

## LRS ను సద్వినియోగం చేసుకోండి

**ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి**

**కేశంపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )ప్రతినిధి :** మండల కేంద్రంలోని లేఔట్ బాధ్యులను %ూ=ూ% ను సద్వినియోగం చేసుకోవాలని కేశంపేట మండలం లోని ప్లాట్ల లేఅవుట్ బాధ్యులను పిలిపించి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు %ూ=ూ% చివరి తేదీ ఏప్రిల్ 30 తారీకు వరకు 25% రాయితీతో ఫీజును కట్టి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవలసినదిగా ఆయన కోరారు ఈ అవకాశం అందరూ ప్లాట్ల యజమానుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు మండల కేంద్రంలో 10200 ప్లాట్ల కొరకు %ూ=ూ% దరఖాస్తు చేసుకున్న వారు ఈరోజు వరకు మొత్తం 3 219 ప్లాట్ల యజమానులు 25% రాయితీతో ఎల్ఆర్ఎస్ కట్టుకోవడం జరిగిందని తెలిపారు మిగతా ప్లాట్ల దారులకు 25% రాయితీతో ఫీజుల గడువు ఐదు రోజులు మాత్రమే ఉన్నది కనుక అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిష్టయ్య లేఅవుట్ యజమానులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



## ఘనంగా ఆర్యాస్ డెంటల్ స్టూడియో ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** పరిధిలోని మనసురాబాద్ బాలాజీ నగర్ రోడ్ ఆర్య డెంటల్ స్టూడియో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కమిషనర్ ఆఫ్ పోలీస్ మనోహర్ కసిరే మనసురాబాద్ జి హెచ్ ఎం సి కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి డాక్టర్ కరుణాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆర్యాస్ డెంటల్ డాక్టర్ శ్రవణ్ కుమార్ డాక్టర్ సమత మాట్లాడుతూ ఇలాంటి డెంటల్ హాస్పిటల్ చక్కటి అధునాత పరికరాలతో నూతన ఆధునిక వైద్యం అందుబాటులో మొట్టమొదటిసారిగా తెచ్చినందుకు సంతోషంగా ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు వచ్చిన డెంటల్ పేషెంట్స్ కి చికిత్స పై 20 శాతం రాయితీ ఇవ్వనున్నామని ఇది నెల రోజుల వరకు అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు ఆర్యన్ డెంటల్ స్టూడియోలో నోటికి సంబంధించిన వైద్యం చక్కగా అందిస్తామని పది సంవత్సరాల అనుభవంతో వైద్య వృత్తిలో



రాణిస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ యాజమాన్యం మరియు స్టాఫ్ పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం

**సంగారెడ్డి , ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి తో పాల్గొన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్,ఝరాసంఘం, న్యాలకల్ మండలలలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ మాధురి ,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు



సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా సూరారం డాక్యుమెంట్ రైటర్ల నిరసన

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) :** పహల్గామ్ ఉగ్రదాడి పట్ల దేశ వ్యాప్తంగా ఆవేదన వ్యక్తమవుతున్న తరుణంలో, కుత్బుల్లాపూర్, సూరారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే డాక్యుమెంట్ రైటర్లు తనదైన శైలిలో నిరసన తెలిపారు. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన దారుణ సంఘటనపై డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం నల్ల బ్యాచులు ధరించి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, “దేశ భద్రతను ఛిన్నాభిన్నం చేయాలని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరులైన 28 మంది కుటుంబాల పట్ల మేము ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి,” అని వ్యాఖ్యానించారు. దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, అమాయకుల ప్రాణాలు పోనివ్వకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్యుమెంట్ రైటర్లు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ భావాలను వ్యక్తపరిచారు. ఇలాంటి సంఘటనలపై సమాజం మేల్కొని సంఘీభావంతో స్పందించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.



# రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- బిఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల యువకులు

**చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు పెట్టిన అధికారం బిఆర్ఎస్ పార్టీదేనని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 25 మంది యువకులు డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకుడు కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగంగా ఉందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం 10 ఏళ్లు వెనక్కి వెళ్ళింది అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాలం వెలదీస్తున్నారని మండిపడ్డారు. ప్రజలంతా మరోసారి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీని ఎందుకు గెలిపించామని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. అలాగే



వరంగల్లో 27 న నిర్వహించే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలు భారీగా తరలి రావాలన్నారు. పార్టీలో చేరిన వారు మోకిలా నందు, బుర్ల శ్రీకాంత్, బుర్ల కుమార్, దండు రమేష్, బుర్ల శ్రీనివాస్, తంగడపల్లి లక్ష్మి కుమార్, అమీర్గూడెం గణేష్, బేగరి సురేష్, గడ్డమీది కుమార్, మోకిలా సురేష్, కర్రె మధుసూదన్ గౌడ్, బుర్ల సుధాకర్, కావలి రాము, హరిజన హరికృష్ణ చేరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, కమ్మెట మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, గోనే కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నీచమైన రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ కార్పొరేటర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కాంగ్రెస్ లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతా టూరిస్టులు మరణించిన బాధలో ఉంటే లికాంగ్రెస్ లీడర్లు మోడి గారి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన బిజెపి కార్పొరేటర్లు అని మార్ఫింగ్ చేసి శునకానందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి ,వంగ మధుసూదన్ రెడ్డి , కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బండారి భాస్కర్ గంగాని శ్రీను పాతూరి శ్రీధర్ గౌడ్ రఘు గౌడ్, సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం.. ఠాణాలో పోలీసులకు ఫిర్యాదు

**యాచారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** యాచారం ఠాణా పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఠాణా పోలీసులు తెలిపారు. అదృశ్యమైపోయిన వ్యక్తికి చెందిన కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎర్ర గొల్ల తండాకు చెందిన తుల్సా (60) అనే వ్యక్తి గత మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంటిలో నుంచి బయటికి వెళ్లి కనిపించకుండా పోయాడని పేర్కొన్నారు. సమీప ఇరుగు పొరుగు ప్రాంతాల్లో తెలిసిన అన్ని చోట్ల అదృశ్యమైన వ్యక్తి నిమిత్తమై కుటుంబీకులు వెతికారని పోలీసులు పేర్కొన్నారు. ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.



# మతోన్మాదం నశించాలి మానవత్వం పరిమళించాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జమ్మూకాశ్మీర్ పహల్గాన్ లో టూరిస్ట్ లపై తీవ్రవాదుల దాడిలో మరణించిన వారికి సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావినారాయణ రెడ్డి కాలనీ లో కొవ్వొత్తుల ర్యాలీ తో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరు తో దాడులు చేయటం చాలా బాధాకరమని ప్రజాస్వామ్య దేశం లో అన్నిమతాల ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు, ఇది సహించలేని పాకిస్తాన్ బాంగ్లాదేశ్ చైనా లాంటి దేశాల తీవ్రవాదులు భారతదేశం పై దాడులు చేస్తే భారతీయులు సహించేదిలేదన్నారు, దేశ రక్షణకోసం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి అవసరం మేరకు ఆర్మీ నియామకాలు



చేపట్టాలన్నారు, మరణించిన వారికి సిపిఐ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బతి లక్ష్మణ్, మండల పార్టీ నాయకులు ఏఐఎస్ఎఫ్, ఏఐ వైఎఫ్ నాయకులు కేతరాజు నర్సింహా, నవనీత, అరుణ, పుల్లయ్య, యాదగిరి మధు, వెంకటేష్, వినోద్, శ్రావణి వినోద్, గణేష్, కార్తీక్, శేఖర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోని కూకట్ పల్లి ఎమ్మెల్యే

**23 ఏళ్ల ఉద్యమ సేవకు ప్రత్యక్ష అవమానం**

**రాజేంద్ర కుమార్ గుండమల్ల ఆవేదన**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2004 నుంచి 2023 వరకూ పార్టీ కోసం శ్రమించిన నన్ను నా నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్చిపోయారు అని మాజీ ఉద్యమకారుడు, పాత కూకట్ పల్లి నివాసితుడు రాజేంద్ర కుమార్ గుండమల్ల ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియా కి పత్రికా ప్రకటన విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితిలో 19 సంవత్సరాలపాటు సేవలందించిన తాను చిన్న కార్యకర్తగా ప్రారంభించి 2018లో కొంగరకలాన్లో జరిగిన ప్రగతి నివేదన సభ విజయవంతం అయిన నేపథ్యంలో, అదే ఏడాది సెప్టెంబర్ 4న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార నివాసంలో, మంత్రి కేటీఆర్తో కలిసి భోజనం చేసిన స్థాయికి ఎదిగానని ఆయన గుర్తు చేశారు. కానీ, ఉద్యమ సమయంలో జై తెలంగాణ అనే నినాదాన్ని కూడ పలకనివారు, తెలంగాణ విభజనను వ్యతిరేకించిన వారు కూకట్ పల్లి నియోజకవర్గానికి నాయకులవడమంటే ఇదే విచిత్రమని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మాధవరం కృష్ణారావు తెలంగాణ ఉద్యమం సమయంలో సమైక్యాంధ్ర శక్తులకు మద్దతు ఇచ్చారని, కానీ ఇప్పుడు ఉద్యమ వీడియోల్లో తన ఫోటో పెట్టుకొని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో మొత్తం 9 డివిజన్లు ఉన్నా, కేవలం బాలానగర్ డివిజన్ నుంచే ఒక ఉద్యమకారుడికి మాత్రమే కార్పొరేటర్ టికెట్ ఇవ్వడాన్ని గుండమల్ల రాజేంద్ర కుమార్ తప్పుపట్టారు. మిగిలిన డివిజన్లలో ఉద్యమ సైనికులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారులకు పార్టీ పదవులు, నామినేషన్ పదవులు ఇవ్వడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

**బావమరిది టికెట్.. వ్యాపారదారికి ప్రాధాన్యత:**

కూకట్ పల్లి డివిజన్లో ఉద్యమం లో భాగం కాని వ్యాపారవేత్త అయిన తన బావమరిది కే కార్పొరేటర్ టికెట్ ఇచ్చి గెలిపించుకోవడమంటే ప్రజా సంక్షేమం కన్నా కుటుంబ రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు భావించాలన్నారు.

ఉద్యమం సమయంలో తెలంగాణ ఉద్యమానికి ప్రత్యర్థిగా ఉన్న ఎమ్మెల్యే ఇప్పుడు సోషల్ మీడియాల్లో ఉద్యమ వీడియోలు పోస్ట్ చేసి, అందులో తన ఫోటోలు జోడించి సెంటిమెంట్ క్యాచ్ చేసుకోవడం రాజకీయ వంచనగా అభివర్ణించారు. ప్రజల కళ్లను మాయచేసే ప్రయత్నాలేవి దీర్ఘకాలం సాగవని హెచ్చరించారు. ఉద్యమానికి నిజంగా సేవ చేసినవారిని గుర్తించని రాజకీయ వ్యవస్థపై నిరాశ చెందుతున్నా. కానీ న్యాయమైన పోరాటం మాత్రం ఆగదన్నారు.



## సుమిత్రానగర్ రాందేవ్ బస్ స్టాప్ లో అన్ని బస్సులు ఆగకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సుమిత్ర నగర బస్ స్టాప్ వద్ద బస్సులు ఆగకపోవడం వలన విద్యార్థులు చాలా ఇక్కట్లకు గురవుతున్నారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి ప్రగతి మహిళా కళాశాల యజమాన్యం, కాలేజీ విద్యార్థులు సుమిత్ర నగర్ రాందేవ్ బస్ స్టాప్ లలో అన్ని బస్సులు ఆగటం లేదని తెలిపారు. దీనికి స్పందించి జె పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి కి లెటర్ ఇచ్చారు. మేనేజర్ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి వెంటనే రెండు బస్టాపుల్లో బస్సులు నిలుపేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. మేనేజర్ హరి ఎమ్మెల్యే కి సార్ వీలైనంత త్వరలోనే అన్ని బస్సులకు సుమిత్ర నగర్ లో బస్ స్టాప్ పులు అరేంజ్ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి వి తాండవ కృష్ణ జి నర్సింగరావు తదితరులు పాల్గొని మేనేజర్ గారికి మెమరండం అందజేశారు.

## టూరిస్టులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

**- ఆలూరు ముస్లిం మైనార్టీ కమిటీ**

**- పాకిస్తాన్ డౌన్ డౌన్ హిందుస్థాన్ జిందాబాద్ అంటూ ర్యాలీ**

**చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపందల చర్య అని ఆలూరు ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ముస్లింలు నల్ల బ్యాడ్జి ధరించి నమాజ్ చదివిన తర్వాత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ హిందుస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పహల్గంలో టూరిస్టులపై ఉగ్రదాడిని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రమూకల దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి ప్రార్థనలు చేశారు. టూరిస్టులను కులం మతం అడిగి చంపడం హీనమైనచర్య అని జంతువుల వల్లే ప్రవర్తించడం ఇది ఇస్లాంకి వ్యతిరేకం అని అన్నారు. భారత ప్రజలు అందరూ ఐకమత్యంతో ఉండి ఉగ్రవాదుల అంతు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామంలోని ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ జెండా చేతపట్టు...రజతోత్సవ సభ బాట పట్టు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ జాతి పిత కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ జెండాకు వందనం సమర్పించి వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ "రజతోత్సవ సభ " కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు, బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు.



నియోజకవర్గంలో జనసమీకరణ, బస్సుల రూట్ మ్యాప్ కో ఆర్డినేషన్ చేయడం కోసం సతీష్ అరోరా, డివిజన్లు కు ఓల్డ్ బోయినపల్లి - భోగాది దినేష్ నాయుడు, బాలానగర్ - టి. వీరాంజనేయ చారి, బొట్టు విష్ణు, ఫతేనగర్ - మెలుగు తిరుపతి రావు, శ్రీనివాస్, మూసాపేట - ఇ సర్వేశ్వరరావు (నాని), అల్లాపూర్ - రావెల్ షా, బాలాజీనగర్ - పాతూరి గోపి, కె పి హెచ్ బీ - జన్ను సాయి శ్రీనివాస్, కూకట్ పల్లి - బి సురేష్ కుమార్, బేగంపేట - రాధాకృష్ణ లను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బస్తి సమస్యలను తక్షణం పరిష్కరింప చేస్తా

**పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నెలకొని ఉన్న ప్రతి సమస్యను స్థానిక ఎమ్మెల్యే ఆడకేపూడి గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తీలోని బి.బ్లాక్ రోడ్ నెంబర్ 1, 2 లలో భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనులు, అదే విధంగా సి.బ్లాక్ రోడ్ నెంబర్ 5 లో మంచినీటి కొరత ఏర్పడడంతో శుక్రవారం సంబంధిత అధికారులకు సమస్యను వివరించగా వారు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. త్వరలోనే భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను, మంచినీటి సమస్యను పరిష్కరింప చేస్తామని బస్తి వాసుల సమక్షంలో తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారి సతీష్ తో పాటుగా



రవీందర్ రెడ్డి, చింటూ, బస్తీ నేతలు ఆడెపు ప్రభాకర్, ప్రకాష్, నరసింహ, బాల, టీవీ నరసింహ, రాజేందర్, రమేష్, మనోజ్, సుబ్బారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర మూలాలను కూకటి వేళ్ళతో పెకిలించాలి

**తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలిస్తే కానీ హిందూ బంధువులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోలేరని, హిందూ యాత్రికులపై ఉగ్రవాదులు దాడికి పాల్పడి నిండు ప్రాణాలు బలిగొన్న నరరూప రాక్షసులను అంతమొందించాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి హిందూ బంధువులకు పిలుపునిచ్చారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో హిందూ యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి నిండు ప్రాణాలను బలిగొన్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన హిందువులకు ఘన నివాళులర్పించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఓ హిందూ మేలుకో కులాన్ని వీడుదాం హిందువులం ఒకటవుదాం అనే నినాదంతో క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు కొవ్వొత్తులతో భారీ సంఖ్యలో ర్యాలీ చేపట్టి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినదించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉగ్రవాద నిర్మూలనకు ఏ చర్యలు తీసుకున్న తామంతా పూర్తి మద్దతు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా హిందువులు మేల్కొని ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని లేకుంటే మరింత అణచివేతకు గురవుతామన్నారు. ఉగ్రవాదులు హిందువులనే లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారని హిందువులు సైతం ప్రతి దాడులకు పాల్పడితే గాని ఉగ్రవాదం నశించదన్నారు. ఈ క్యాండిల్ ర్యాలీలో చిన్నారులు సైతం పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బోసు పల్లి ప్రతాప్, బిజెపి నాయకులు బచ్చగళ్ల రమేష్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బిజెపి నాయకులు రామ్ రెడ్డి, కందాల బల్ దేవ్ రెడ్డి, రవీందర్, రణధీర్, బిజెపి యువ నాయకులు జ్ఞానేశ్వర్, నాగరాజ్, నవీన్ రెడ్డి, మల్లిక్ భాయ్, మల్లేష్,డాక్టర్ రవి తదితరులు బాలి సంఖ్యలో పాల్గొన్నారు.






## ఒబెన్ ఎలక్ట్రిక్ 'ప్రొటెక్ 8/80' బ్యాటరీ ప్లాన్

ఘట్కేసర్, 25 ఏప్రిల్ (ప్రజా జ్యోతి): ఒబెన్ ఎలక్ట్రిక్ కొత్తగా 'ప్రొటెక్ 8/80'ను ఆవిష్కరించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఇది దేశంలోనే అత్యంత సరసమైన, చౌకైనా బ్యాటరీ ప్లాన్ అని వెల్లడించింది. రూ.9999 ధరతో కూడిన ప్రొటెక్ ప్లాన్ లో 8 సంవత్స రాలు లేదా 80,000 కిలోమీటర్ల సమగ్ర బ్యాటరీ వారంటీ కవరేజ్ తో పాటు ఒబెన్ ఎల్ఎఫ్పి టెక్నాలజీని అందిస్తున్నట్లు పేర్కొంది. ఇది మే 1 నుంచి తమ అ


# అధిక వడ్డీలకు ఆశపడి ఆర్థికంగా నష్టపోవద్దు

స్థానిక సీఐ నాగార్జున



కల్వకుర్తి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): అధిక వడ్డీలకు ఆశపడి ఆర్థికంగా నష్టపోవద్దని కల్వకుర్తి సీఐ నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి మార్కెట్ ప్రాంగణంలో కారు డ్రైవర్లకు అమాలీలకు కూలీలతో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సిఐ నాగార్జున మాట్లాడుతూ అధిక వడ్డీల తీసుకొని ఆర్థికంగా నష్టపోవద్దని అన్నారు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ ఫోన్కు ఓటిపి వచ్చింది చెప్పండని అడుగుతారు అలాంటి సమాచారం ఎవరైనా తెలుపవద్దని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై మాధవరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరికలు



(ప్రజా జ్యోతి) వంగూరు ఏప్రిల్ 25: నాగర్ కర్నూలు జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వంగూర్ మండలం లో బి ఆర్ఎస్ ముఖ్య నేతలను, కార్యకర్తలతో రజతోత్సవ సభ సన్నాక సమావేశం అయ్యారు. మాజీ సర్పంచ్ గణేశ్ రావు ఆధ్వర్యం లో వంగూర్ మండలం సర్వారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పుల్లయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ అలువేల(శ్రీశైలం యాదవ్ బి ఆర్ఎస్ పార్టీలోకి మాజీ ఎమ్మెల్యేగువ్వల బాలరాజు గులాబి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరచలకాలను సహించలేకనే సొంత గూటికి చేరుకున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఇవ్వకపోగా వీటి గురించి నిలదీస్తున్న బిఆర్ఎస్పార్టీ కార్యకర్తలపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అయినా కూడా ఏక్కడ తగ్గేది లేదు అన్నింటినీ తట్టుకొని ప్రజలని చైతన్యం చేస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అని హెచ్చరించడం జరిగింది అలాగే నెల 27న జరిగే సభకు తరలివెళదాం. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని పిలుపునివ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రవాద దాడులు అమానవీయం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో 27 మంది పర్యాటకులపై దాడి చేసి చంపిన ఉగ్రవాదుల చర్యలు హేయమైనవని నందివనపర్తి మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్ళిన పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి కాల్చి చంపడం అమానవీయమైన చర్య అన్నారు. ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. అభద్రతా భావాన్ని పెంచి పోషిస్తున్న ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనే దేశ ప్రజల మధ్య సమైక్యత భావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆచారాలు, వ్యవహారాలపై ఉగ్రమూకలు ఈర్ష్య, అసూయలు పెంచుకోవడం వల్ల సాధించేది ఏమి లేదని పరస్పర మైత్రి వల్లే అభివృద్ధితో పాటు మానవ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. మృతుల కుటుంబాలకు మానవతా దృక్పథంతో దేశంలోని ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నకిలీ క్రిమి సంహారక మందులు అమ్మితే చర్యలు

**-నష్టపోయిన రైతుల పంట పొలాల పరిశీలన**

**-వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కేవీఎన్ రెడ్డి**



నాగర్ కర్నూల్ ( టౌన్ )ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి : రైతులకు నకిలీ క్రిమిసంహారక మందులు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కేవీఎన్ రెడ్డి హెచ్చరించారు.వరి పంటకు క్రిమి సంహారకమందు వినియోగించి నష్టపోయిన నాగర్ కర్నూల్ మండలం చందుబట్ల, నర్సాయిపల్లి గ్రామాలలో శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి అనే రైతుల వరి పంటలను కెవిన్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు,పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన క్షేత్రం శాస్త్రవేత్తలతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కెవిన్ రెడ్డి మాట్లాడుతూ రైతులను మోసం చేసి నష్టం చేకూర్చే ఏజెన్సీల చర్యలను సహించేది లేదని హెచ్చరించారు.సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణదారులు ఎంతటి వారైనా వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.రైతులకు నకిలీ విత్తనాలు,క్రిమిసంహారక మందులు విక్రయించే ఏజెన్సీల పై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.చందుపట్ల, నర్సాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేయడంతో కేవీయన్ రెడ్డి రైతుల పొలాలను పరిశీలించారు.వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్,ఏడి.పూర్ణ చందర్ లతో పూర్తిస్థాయి నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని కేవియన్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో భూత్పూర్ ములుగు లాటి ప్రాంతాలలో నకిలీ మందులు విత్తనాలపై సీరియస్ గా ఉన్నామని రైతులకు నష్టం చేసే ఏ చర్యలకు కూడా ఉపేక్షించేది లేదన్నారు. చందుపట్ల నర్సాయిపల్లి రైతులకు కూడా న్యాయం చేస్తామని కె.వి.రెడ్డి అన్నారు.రైతుల పొలాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని పూర్తిస్థాయి నివేదికను తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.కేవీఎన్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాలెం ప్రాంతీయ పరిశోధన క్షేత్రం శాస్త్రవేత్తలు ఉన్నారు.

# క్రీడల్లో స్నేహభావస్ఫూర్తిని చాటాలి

**బిజెపిపి బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్**



కల్వకుర్తి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): క్రీడల్లో స్నేహ భావస్ఫూర్తిని చాటాలని బిజెపి జిల్లా మోర్చా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మార్చాల ప్రీమియర్ లీగ్ ఫోర్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేశారు. ఇరుజట్లకు ఆల్ ద బెస్ట్ చెప్పి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఆయన తెలిపారు. గెలిచిన టీముకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కప్పుని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్, బీజేవైఎం నాయకులు అరవింద్, దివాకర్, చెన్నయ్య, స్థానిక బిజెపి నాయకులు మహేష్ గౌడ్, పరమేష్, శ్రీకాంత్, శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు హజ్ యాత్రికులకు టీకాలు

**-హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు (26వ తేదీ శనివారం) జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు టీకాలు వేయడం జరుగుతుందని హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. హజ్ సొసైటీ చీఫ్ ప్యాట్రన్ అల్హాజ్ మహమ్మద్ అబ్దుల్ హాఫీజ్ ఖాన్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఉ:10 గంటలకు క్యాంపు ప్రారంభమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి పర్యవేక్షణలో వైద్యులు టీకాలు వేస్తారని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. జిల్లాలోని హజ్ యాత్రికులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.ద

# తాండూర్ విద్యుత్ శాఖ ఏ ఈ తీరు మార్చు కోవాలి

**తాండూర్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణ విద్యుత్ శాఖ ఏఈ రఘు వీరరెడ్డి పేద ప్రజల పై ఉన్న దురాలోచన తీరును మార్చుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ సూచించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న 2 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు దూరం చేస్తున్నా అధికారుల పై చర్యలు తీసుకోవాలని తాండూర్ విద్యుత్ శాఖ ఏడి శంకర్ నాయక్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతాండూరు పట్టణంలో కొత్తగా విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసినా బాలస్వామి అనే వ్యక్తికి కావాలనే మీటర్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ రూ 8వేల రూపాయలు కట్టాలని వేధింపులకు గురి చేయడం తగదన్నారు. శుక్రవారం రోజు తాండూర్ సబ్ స్టేషన్ ముందు నిరసన ధర్నా నిర్వహించి ఏ ఈ పైన చర్య తీసుకోవాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తు న్న 200 యూనిట్ల గృహ జ్యోతి పథకంలో పేద ప్రజలకు రాకుండా చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేష్,సతీష్, మల్లయ్య, బాలస్వామి, దాని యేలు,సంజీవ్,శిలాస్, ఎల్లయ్య, ఉదయ్, అంజయ్య, వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాం



**మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25 :** మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. మహబూబ్ నగర్ నగర పాలక పరిధి లోని వార్డు నెంబర్లు 35 , 36 , 45 , 46 , 48, 49 వార్డు ల్లో మొత్తం ఆరు వార్డు లలో 2 కోట్ల 80 లక్షల రూపాయల తో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణపు పనుల కోసం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో 200 కోట్ల రూపాయలతో మహబూబ్ నగర్ పట్టణం లో సిసి రోడ్లు, డ్రైన్ లు కోసం ఖర్చు చేశామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి తెచ్చి మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు అర్బన్ ఛాలెంజ్ మిషన్ కింది 400 కోట్ల రూపాయల పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి పంపించడం జరిగింది ఆయన తెలిపారు. అలాగే అమృత్ పథకం ద్వారా 260 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, డిస్ట్రిక్ట్ నాలెడ్జ్ హబ్ ను 27 కోట్ల తో మొదలు పెట్టబోతున్నాం అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ కార్పోరేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయుటకు నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాజీ మున్సిపల్,వైస్ చైర్మన్ షబ్బర్ అహ్మద్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, సిజె బెనహర్, ,మున్సిపాలిటీ కమీషనర్ మహేష్ ,ఎం.ఈ. సందీప్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,చిన్న ఖాజా పాషా , షౌకత్ అలీ ,ఉమర్ ,లక్ష్మణ్ నాయక్ , అంజాద్, రాషెద్ ఖాన్ , హన్మంతు, నాయకులు?

# శేర్లింగంపల్లి వర్క్ నెంబర్ 81 సర్కిల్ 20.శేర్లింగంపల్లి వరల్డ్ మలేరియా దినోత్సవ ప్రోగ్రాం.



**షేర్ లింగంపల్లి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** లింగంపల్లి గవర్నమెంట్ పిహెచ్సి స్టాఫ్ ఎంటమాలజీ ఏఈ మేడం పాల్గొన్నారు మరియు మలేరియా సూపర్వైజర్స్ కే లత విశ్వ ప్రసాద్ అబ్దుల్ సత్తార్ ఎంటమాలజీ స్టాఫ్ పాల్గొన్నారు దోమలపై ర్యాలీ చేస్తూ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది వారానికి ఒకసారి మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలు మనం శుభ్రం చేసుకున్నట్లయితే దోమల నుండి మనమే మన ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉంటుంది పనికిరాని వస్తువులు పనికిరాని కూలర్ కొబ్బరి బొండం పాత పడిన టైరు ఇంటి పైనున్న ఉన్నట్యాంక్ పై కప్పు వేసి ఉంచాలి ఇలా ఒక గంట సమయాన్ని మనం మన ఇంటి పరిసరాలను పరిశుద్ధ పాటిస్తే దోమల భారీ నుండి మనము మన ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని అధికారంలో చెప్పడం జరిగింది ఏంటమ్మాలేజీ సిబ్బంది మీ ఇంటి దగ్గరికి వచ్చి దోమలు ఎలా గుడ్డ పెడతాయి దోమల వల్ల వచ్చే రోగాలు గురించి మీకు అర్థమయ్యే రీతిగా వాళ్ళు మీకు చెప్తారు తర్వాత మీ ఇంటి చుట్టూ పనికిరాని వస్తువులను మీకు చూపించి వారు మీ ఇంటి చుట్టు స్ప్రే చేయిస్తారు అనిఅధికారులు చెప్పడం జరిగింది

# దోమల నివారణతో విష జ్వరాలను నియంత్రిద్దాం




**తాండూర్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** దోమల నియంత్రణ తోనే విష జ్వరాల భారీన ఎవ్వరు కూడ పడకుండా రక్షణ పొందవచ్చని తాండూర్ డిప్యూటీ డి యం హెచ్ ఓ రవీందర్ యాదవ్, జిన్గూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రషీద్ లు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రోజు తాండూర్ పట్టణంతోపాటు జిన్గూర్తి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజలు నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు వ్యక్తిగత ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దోమల నివారణ కోసం అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుదర్శన్,ఎస్ ఓ ప్రకాష్, అంబిక రోజ్మేరీ,కరుణ శ్రీ,, శాస్విత, లలిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ దేవత శ్రీ.శ్రీ.శ్రీ.రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. అనంతరం మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మేకపోతులు, కోడిపుంజులతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. తమను సల్లంగా చూడు తల్లీ.. అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో యువతులు,చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## నమ్మకమే విజయం వైపు నడిపిస్తుంది

తాండూరు ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: నమ్మకమే విజయం వైపు నడిపిస్తుందని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రోజు తాండూర్ పట్టణంలో గల భాషం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంసెట్ ఉచిత శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ధార్మిక పరిషత్ బృందం ఫిదా విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం సంతోషకరమన్నారు. అలాగే మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు దర్శనమిస్తారనేది అందరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంత కాలం పాటు శిక్షణ పొందిన బాలికలు పట్టుదలతో నమ్మకం తో ముందుకు సాగాలన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించి ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం శిక్షణ పొందిన బాలికలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హిందూ ధార్మిక పరిషత్ కోకన్వీనర్లు పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి, నరేందర్ ముదిరాజ్, ఓం ప్రకాష్ సోమాని, పటేల్ విజయ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ భూమి స్వాధీనం,

- తహసీల్దార్ షాజిదా బేగం.

ధారూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి ): సర్వే నంబర్ 197/4.197/5.136/1. సీలింగ్ భూమి మొత్తం 4:12. నాలుగు ఎకరాల పదనాలుగు గుంటల సీలింగ్ భూమి పిఓటి 1977 క్రింద సీలింగ్ భూమిని స్వాధీనం చేసుకొని అట్టి సీలింగ్ భూమిలో బోర్డు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ షాజిదా బేగం తెలిపారు. మండల కేంద్రంలోని 197/4.197/5.136/1 లోని సీలింగ్ భూమిని ఏ. లక్ష్మి భర్త అంజయ్య. ఏ, లలిత దేవి భర్త శివానందం సీలింగ్ పట్టా దారులనుండి భూమి ని కొనుగోలు చేసినట్లు పత్తి అమృతమ్మ భర్త ఎల్లయ్య పిర్యాదు చేసినట్లు పిర్యాదు మేరకు విచారణ జరిపి సీలింగ్ భూమిగా తెలడంతో అట్టి భూమిని స్వాధీనం చేసుకునట్లు తహసీల్దార్ తెలిపారు.

- సీలింగ్ భూములు అమ్మొద్దు కొనొద్దు.

నిరుపేదలకు ప్రభుత్వాలు జీవనం కోసం బ్రతుకుతెరువు కోసం కుటుంబ జీవన ప్రమాణాలు పెంచుకోవడం కోసం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను నిరుపేదలకు అందజేస్తారు.కానీ సీలింగ్ పట్టాలు పొందిన రైతులు అమ్మడానికి కొనడానికి ఎలాంటి హక్కులు కలిగి ఉండాదాని అమ్మిన కొనిన చెల్లుబాటు కాదని తాహసీల్దార్ అన్నారు.




# ప్రియురాలిని చంపిన ప్రియుడు.

- వివరాలు వెల్లడించిన ధారూర్ ఎస్ఐ బి.అనిత.



ధారూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): కూలి నాలి చేసుకుంటూ బ్రతుకుతున్న ఓ మహిళను పరిచయం చేసుకొని కడతేర్చిన ప్రియుడు శుక్రవారం నాడు మండల పరిధిలో రాజాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.సంఘటనకు సంబంధించి పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.దోమ మండలం రాకొండ గ్రామానికి చెందిన బండి వెంకటమ్మ భర్త మైసయ్య వయసు 47 సంవత్సరాలు,వృత్తి కూలిపని,అనే మహిళ పరిగి లేబర్ అడ్డ మీద పరిచయమైనటువంటి రాజాపూర్ గ్రామానికి చెందిన మ్యాతరి బాబయ్యతో కలిసి రాజాపూర్ గ్రామానికి వచ్చి గ్రామంలోనే గత రెండు నెలల నుంచి సహజీవనం చేస్తూ అతనితో కలిసి ఉంటుందని, నిన్న అనగా 24:4:2025 నాడు రాత్రి అందాజ తొమ్మిదిన్నర గంటలకి మేతరి బాబయ్య తన అమ్మను చంపి వేసి ఆధారాలు తెలవకుండా పక్కన ఉన్న పాడుబడ్డ ఇంటిలో నిప్పు అంటించుచుండగా గ్రామస్తులు చూడడంతో బాబయ్య పారిపోయాడని మృతురాలి కొడుకు నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం నాడు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం అయినది.మూడు పోలీసు బృందాలు ప్రత్యేకంగా నేరస్తుని పట్టుకోవడం కోసం గాలిస్తున్నాయని ఎస్ఐ అనిత తెలిపారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు:

కొడంగల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ : శుక్రవారం కోడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కోడంగల్ తండాలో వివాహ వేడుకలో కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ మరియు మాజీ సర్పంచులతో కలిసి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాల్ రెడ్డి, సంజీవరెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హన్మ్య నాయక్ , చంద్రియ నాయక్ , శివకుమార్ రాథోడ్ , సంతోష్ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం -రామ్ మోహన్ రెడ్డి

బొంరాస్ పేట: ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రోజు మండల పరిధిలోని మదనపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని పరిగి ఎమ్మెల్యే మరియు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య మరియు రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయ మని అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకుడు ఫయూమ్ ఖురేషి మరియు మండల నాయకులతో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ నిర్మాణానికి అపార సేవలు అందించిన మహాత్ములు బాపు మరియు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ల గౌరవం తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం వ్యవరిస్తున్న తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని తెలిపారు.గత సంవత్సరం డిసెంబర్ 17 న రాజ్యసభలో రాజ్యాంగం పై జరిగిన చర్చలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ సాక్షిగా అంబేద్కర్ ను అవమానించడని ఎమ్మెల్యే తెలిపాడు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ప్రజా స్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని అణగదొక్కాలని చూస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ వాటి పరిరక్షణకై నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఆ పార్టీ ముఖ్య నాయకులు రాజేష్ రెడ్డి, నందారం ప్రశాంత్,గండీడ్ నర్సింలు గౌడ్, రామచంద్రా రెడ్డి, జయకృష్ణ, వెంకట్ రాములు గౌడ్, వెంకట్ రావు, అవుటి శేఖర్ కృష్ణం రాజు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల దాడి అమానుషం

## మైనార్టీ నాయకులు ఎస్.ఎం. గౌసన్

కొడంగల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ : ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరమని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదానికి బలి అయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యటకులను రక్షించే ప్రయత్నం చేసి ఈ ప్రయత్నంలో ఉగ్రవాదుల చేతిలో బలైపోయాడని ఆయన పేర్కొన్నారు. మానవత్వం మరిచి హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఉగ్రవాదులు అందరిని చంపారని పేర్కొన్నారు. మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించే లక్ష్యం భారత్ కు ఉండాలని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు. ఈ సమయంలో వాస్తవాలను పక్కదారి పట్టించకుండా నిజాలను నిర్భయంగా వెలికి తీసి ఈ సంఘటనకు కారణమైన ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## శ్రీ రామ లింగేశ్వర స్వామిని

## దర్శించుకున్న తాజా, మాజీ కౌన్సిలర్ :

కొడంగల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు తాజా, మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్టపన, ధ్వజస్తంభం ఏర్పాటు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ లు ఉడిమేశ్వరం అంజి, ఎరన్ పల్లి శివ కుమార్, మధు యాదవ్, నారాయణ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

